క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ప్రశ్నపత్రాలు



భద్రపరిచేందుకు ప్రశ్నపత్రాలను తీసుకువెళ్తున్న అధికారులు

బాడంగి: స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలు సోమవారం చేరుకున్నాయి. మార్చి ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విజయనగరం ఆర్‌ఐవో కార్యాలయం నుంచి గట్టి బందోబస్తు నడుమ స్టేషన్‌కు వచ్చిన ప్రశ్నపత్రాలను కస్టోడియన్లు తీసుకుని, భద్రపరిచారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాల చీఫ్‌లు శంకరరావు, రామదాసు, ఏఎస్‌ఐ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న దృశ్యం

వంగర: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. శ్రీవేంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ ద్వారా 100 మందికి ఫుల్ సిలిండర్లు, స్టవ్, రెగ్యులేటర్, సురక్ష పైపుతో కూడిన యూనిట్‌ను గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు తంగుడు వెంకటరమణ అందజేశారు.

విగ్రహాల ఆవిష్కరణ



గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల వద్ద వాసవీ క్లబ్ మనరాజాం-సారథి సభ్యులు

రాజాం సిటీ: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను సోమవారం ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ మన రాజాం-సారధి ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేసి, ప్రారంభించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. అనంతరం స్థానిక గాంధీ వీధిలో గాంధీ విగ్రహానికి నిత్యం సేవ చేస్తున్న అలమరకల వెంకన్నను సత్కరించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు పి.చిట్టిబాబు, జి.నవీన్, వాసవీ క్లబ్ గవర్నర్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామర్థ్యాల పరిశీలన



విద్యార్థులను ప్రశ్నలకు సమాధానాలు అడుగుతున్న ఎంఈవో ప్రసాదరావు

రేగిడి: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఎం.వి.ప్రసాదరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించారు. ఈ క్రమంలో విద్యాప్రమాణాలు బాగుండడంపై ఎంఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, లెస్సన్ ప్లాన్‌లు, పాఠశాలలో నాడు-నేడు కింద నిర్మించిన తాగునీటి ప్లాంట్‌ను గమనించారు. పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చేయడంలో సిబ్బంది కృషిని ఎంఈవో మెచ్చుకున్నారు.

సంగాంలో ప్రసాదాల వేలంపాట



వేలంపాటలో పాల్గొన్న పాటదారులు

వంగర: మండలంలోని సంగాంలో వెలసిన పవిత్ర సంగమేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ప్రసాదాల వేలంపాట సోమవారం చేపట్టారు. మార్చి 8 నుంచి 14వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని భక్తులకు పులిహోరా, లడ్డూ ప్రసాదం అందించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఈ వేలం నిర్వహించారు. సంగాం గ్రామానికి చెందిన గొర్లె సంగంనాయుడు రూ.81 వేలకు ప్రసాదాల వేలంను దక్కించుకున్నట్లు అధికారులు బి.వి.మాధవరావు, టి.ఎస్.కూర్మారావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోను నాగరాజు, వైఎస్సార్ సీపీ నేత గేదెల రామకృష్ణ, ఆలయ ప్రధానార్చకులు సిద్ధాంతం గణపతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే..

పేదోడి సొంతింటి కల సాకారం

- జగనన్న కాలనీ ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



రామభద్రపురం: రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారమైందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లస్థలాలకు సంబంధించి, రిజిస్ట్రేషన్ పత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పత్రాలతో మండలంలోని మొత్తం 721 మందికి ఇంటి స్థలంపై సర్వహక్కులు కల్పించడం జరిగిందని, వీటిని ఆపద సమయాలు, అత్యవసర వేళల్లో విక్రయించుకుని, ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. సీఎం జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రి అన్నారు. ఆయన చెప్పారంటే చేస్తారంతే.. చేయగలిగిందే చెబుతారని, చెప్పిందే చేస్తారన్నారు. రాష్ట్రంలో మొత్తం 32 లక్షల మంది పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చి, వారి సొంతింటి కల నెరవేర్చారన్నారు. అలాగే అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, వీటితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని అన్నారు. టీడీపీ, జనసేనలు ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భావితరాల భవిష్యత్ బాగుండాలంటే మళ్లీ సీఎం జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.సరస్వతి, తహసీల్దార్ ఎ.సులోచనరాణి, ఎంపీడీవో ఈశ్వరమ్మ,



వంగర: జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, వైస్ ఎంపీపీలు బి.ప్రసాద్, పి.శేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మణ్ నాయుడు, మండల యూత్ అధ్యక్షుడు పి.ఏక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం..

వంగర: రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలను 110 మంది లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ప్రతీ పేదవాడికి కూడు, గూడు, విద్య, వైద్యం ఉండాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఇంటి పట్టా కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదని, చివరికి ఆ పార్టీకి చెందిన జన్మభూమి కమిటీలు సూచించిన వారికే దక్కేవన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు మాట్లాడుతూ కేవలం వైఎస్సార్ సీపీ హయాంలోనే ప్రతీ పేదవాడు దర్జాగా ఇంటి దగ్గర కూర్చొని మరీ తినగలుగుతున్నాడన్నారు. ప్రస్తుతం ఇచ్చిన ఇంటిపట్టాతో ఎప్పుడైనా అత్యవసర సమయంలో ఇల్లు అమ్ముకోవచ్చని, అలాగే ఇంటిపై రుణం తీసుకోవచ్చన్నారు. ప్రతీ ప్రాంతంలో జగనన్న కాలనీలు నిర్మించి, ఎంతోమంది పేదలకు ఆసరాగా సీఎం జగన్ నిలిచారని, రానున్న ఎన్నికల్లోనూ ఆయననే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధాకర్, ఎంపీడీవో ఎం.వి.బాలసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు కె.పద్మ, కాంతారావు, ఎం.ఎం.ఎస్ అధ్యక్షురాలు కె.భగవతి, ఎం.గంగారావు, డీటీ బి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'



రామభద్రపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఈశ్వరమ్మ

- ఎంపీడీవో ఈశ్వరమ్మ

రామభద్రపురం: ప్రజాసమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో మండల స్థాయి అధికారులంతా పాల్గొని, ప్రజలు సమర్పించిన అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ వీలైనంత త్వరగా అధికారుల దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు.

తెర్లాం: మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించడం జరుగుతోందని ఎంపీడీవో బి.మధుసూదనరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి హాజరైన ఆయన వివిధ సమస్యల పరిష్కారానికి పలువురు అందజేసిన వినతులను ఎంపీడీవో స్వీకరించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఏదైనా కారణంతో ఒక సమస్య పరిష్కారం కాకపోతే ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు.

వంగర: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఎంపీ



తెర్లాం: వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎంపీడీవో మధుసూదనరావు

డీవో ఎం.వి.బాలసుబ్రహ్మణ్యం పాల్గొని, పలువురు సమర్పించిన అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని దరఖాస్తుదారులకు తెలిపారు. సచివాలయాల వారీగా వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో ఎల్.త్రినాథ్, ఎంఈవో వై.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రామకృష్ణ శాఖల వారీగా అధికారులతో సమీక్షించి, ప్రజాసమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలను తెలిపారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యల పరిష్కారం జరగాలన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

- వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్

రాజాం: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ కోరారు. స్థానిక పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం పర్యటించిన ఆయన రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లను కలిసి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఇంటికి వివరించేలా కార్యక్రమాలు రూపొందించి, అమలుచేయాలన్నారు. అలాగే గతంలో టీడీపీ ప్రజలను మోసం చేసిన తీరును కూడా



రాజాంలో టెలికాం బోర్డు డైరెక్టర్ శేఖర్‌తో మాట్లాడుతున్న తలే రాజేష్

వివరించాలన్నారు. పార్టీ విజయంతో పాటు నియోజకవర్గంలో తాను గెలవడానికి కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, టెలికాం బోర్డు డైరెక్టర్ కె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

తెర్లాం:

మండలంలోని విజయరాంపురం(బూరిపేట) గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడుకు నిర్వాహకులు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో, హోమగుండం కాల్చే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయం నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీకృష్ణ పరమాత్ముడు ప్రతి ఒక్కరినీ చల్లగా చూడాలని, ఆయన దీవెనలు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆలయంలో శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ట, అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు, డీసీసీబీ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ బోను అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

పల్స్‌పోలియో నిర్వహణపై శిక్షణ

సంతకవిటి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏఎస్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలకు సోమవారం శిక్షణ ఇచ్చారు. మార్చి 3వ తేదీ నుంచి జరిగే ఈ కార్యక్రమంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రధాన కూడళ్లు, బస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండి, ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ సూచించారు. పోలియో వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ఏటా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆశీల వేలం వాయిదా

రాజాం సిటీ: స్థానిక మున్సిపల్ కార్యాలయం పరిధిలో సోమవారం నిర్వహించిన ఆశీల వేలంపాట మళ్లీ వాయిదా పడింది. ఉదయం వేలం నిర్వహించగా, వేలంపాట నగదు ఎక్కువగా ఉండడంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకురాలేదు. ఈ నెల 28వ తేదీన మళ్లీ వేలంపాట నిర్వహిస్తామన్నారు.

ఉద్యోగాలకు 16 మంది ఎంపిక

బొబ్బిలి: స్థానిక వెలుగు కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, డీఆర్‌డీఏ సీడాప్ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 16 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఈ కార్యక్రమానికి జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్టిన్ లూథర్ ముఖ్య అతిథిగా హాజరై హోటల్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ కెమిస్ట్, సేల్స్ సూపర్‌వైజర్, సైట్ సూపర్‌వైజర్ పోస్టుల్లో చేరడం ద్వారా వచ్చే వేతనాలు, ఇతర అలవెన్స్‌లు, ప్రయోజనాలపై యువతకు అవగాహన కల్పించారు. పదోతరగతి నుంచి డిగ్రీ వరకు చదివే 18 నుంచి 27 ఏళ్ల వయసున్న యువతను ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నామని, ఎంపికైన వారికి జిల్లా కేంద్రంలోని కె.ఎల్.పురంలో శిక్షణ, ఉచిత వసతి, భోజనం సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణానంతరం ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు బుధవారంలోగా తమను సంప్రదిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తామన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి

మెంటాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. సోమవారం మండలంలోని లోతుగెడ్డ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆయన మండల వ్యాప్తంగా ఉన్న 32 పంచాయతీల్లో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. సీసీ రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు తాగునీటి సదుపాయం, 19 గ్రామాల్లో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాల నిర్మాణం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమారావు, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలు

రాజాం సిటీ: స్థానిక పట్టణంలో ఆస్తిపన్ను వసూళ్లు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా జేజే ఇన్ఫోటెల్ యాజమాన్యం వారు రూ.1,05,376 ఆస్తిపన్నును ఒకే దఫా వసూలు చేసినట్లు మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఎం.వి.నాగరాజు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నును వెంటనే చెల్లించాలని కోరారు.

నేడు నేరెళ్లవలసలో మెగా వైద్యశిబిరం

సాలూరు: మండలంలోని నేరెళ్లవలసలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు రూరల్ ఎస్సై వెంకటరమణ సోమవారం తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో రూరల్ సీఐ బాలకృష్ణ పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ-క్రాప్ నమోదు శతశాతం పూర్తి



ఉప్పర్నాయుడువలసలో ఈకేవైసీ చేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్

బాడంగి: మండలంలోని రబీ సీజన్ పంటలకు సంబంధించి, ఈ-క్రాప్ నమోదు శతశాతం పూర్తయినట్లు ఏవో కె.శిరీష తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 1520 ఎకరాల్లో రబీ పంటల సాగు జరుగుతోందని, వీటిలో మినుము, పెసర, వేరుశనగ, మొక్కజొన్న, కట్టిజనుము వంటి పంటలున్నాయన్నారు. ఈకేవైసీ ప్రక్రియ కూడా 99 శాతం మేర పూర్తయిందని, ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తికావచ్చిందన్నారు. మొత్తం 9,780 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

రేగిడి: మండలంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా రైతులంతా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. మండలంలోని 25 రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈకేవైసీ నమోదును వేగవంతానికి చర్యలు తీసుకున్నారు. మండలంలోని ఉప్పరనాయుడువలస, చిన్నశిర్లాం, పెద్దశిర్లాం, బూరాడ గ్రామాల్లోని రైతులంతా సోమవారం ఆర్‌బీకే(రైతు భరోసా కేంద్రం)లకు చేరుకుని, ఈకేవైసీ చేయించారు.

రాజాం: మండలంలో రబీసాగు పంటలకు సంబంధించి, శతశాతం మేర ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని ఏవో రేణుకాసాయి సోమవారం వెల్లడించారు. ఆగూరు ఆర్‌బీకే(రైతు భరోసా కేంద్రం) వద్ద ఈ-క్రాప్ నమోదుపై ఆరాతీసిన ఆమె రైతులను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. ఈకేవైసీ ప్రక్రియను ఈ నెల 27వ తేదీలోగా పూర్తిచేయాలన్నారు. మండలంలో మొత్తం 4,600 ఎకరాల్లో ఈ ఏడాది రబీసాగు జరుగుతుండగా, మొక్కజొన్న సాగు అధికంగా ఉందన్నారు. 94 శాతం మేర ఈకేవైసీ నమోదు కూడా చేయడం జరిగిందన్నారు. ఈకేవైసీ, ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసుకుంటేనే ప్రభుత్వ పరంగా కలిగే లబ్ధి దక్కుతుందన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలే రాజేష్

రాజాం/రేగిడి: టీడీపీ, జనసేన పార్టీల నుంచి పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. రాజాం మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రేగిడి మండలంలోని బాలకవివలస గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు సర్పంచ్ వావిలపల్లి చంద్రశేఖర్ సమక్షంలో సోమవారం పార్టీలో చేరగా, వారికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బాలకవివలస గ్రామానికి చెందిన ఏనుగుతల కార్తీక్, సమతల కృష్ణ, రఘుమండల కోటి, ఏనుగుతల తిరుపతిరావు, డోల సరేంద్ర, ఆల్తి రవికుమార్, ఆల్తి శ్రీహరికుమార్, సారిక గౌరునాయుడు, డోల సిద్ధార్థనాయుడు, డోల విజయ్‌కుమార్, కోడిశ దుర్గాప్రసాద్, ఆల్తి వరహాలనాయుడు, ఆల్తి హరి, డోల గణ తదితరులు ఉన్నారు. వీరంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తామంతా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

రాజాం: కార్మికులను వినియోగించే కాంట్రాక్టర్లు, పలు దుకాణాలు, వ్యాపార సంస్థల యజమానులతో పాటు అంతర్‌రాష్ట్ర కార్మికులను పనిలో పెట్టుకుంటున్న యజమానులంతా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రాజాం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.కొండలరావు సూచించారు. స్థానిక పట్టణంలోని పలు వ్యాపార సంస్థలు, కుటీర పరిశ్రమలు, భవన నిర్మాణ కాంట్రాక్ట్ యాజమాన్య కార్యాలయాలను ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఇదివరకే రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారు రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. 2015 రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం అన్ని కార్మిక చట్టాలు ఒకే రిజిస్ట్రేషన్ పరిధిలోకి వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించిందని, యాజమాన్యాలు తమకు దగ్గరలోని మీ సేవా కేంద్రాలు, సీఎస్‌సీలు, గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు.



రాజాంలో ఓ షాపు సిబ్బందికి సూచనలిస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కొండలరావు

ఎన్నికల విధులకు 53 వాహనాలు అవసరం

బొబ్బిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది కోసం మొత్తం 53 వాహనాలు అవసరమని ప్రాథమికంగా గుర్తించామని ఇన్‌చార్జ్ ఆర్‌డీవో కె.సందీప్‌కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై సోమవారం అవగాహన కల్పించిన ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏ నెట్‌వర్క్‌లు అందుబాటులో ఉన్నాయో నివేదిక సమర్పించాలన్నారు. ఇదిలా ఉండగా, ఇదే తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీటీ రెడ్డి సాయికృష్ణ సోమవారం సమావేశమై, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు నామినేషన్ ప్రక్రియ ముందురోజు వరకు అవకాశం ఉంటుందన్నారు. అన్ని పోలింగ్‌స్టేషన్లలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.



సిబ్బందితో మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఆర్‌డీవో సందీప్‌కుమార్

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేయాలి

రాజాం: మండల సమాఖ్యల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని మండలాల్లో విస్తరింపజేసే కార్యక్రమాలు చేపట్టాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏసీ చిరంజీవి అన్నారు. సోమవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో రాజాం క్లస్టర్ పరిధిలోని ఏపీఎంలు, సీసీలు, సీఎఫ్‌లతో సమీక్ష నిర్వహించిన ఆయన సెర్ప్ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించే బాధ్యతలు తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో తొలుత మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సెర్ప్ ఒప్పందం చేసుకుందని, దీనిని మండల సమాఖ్యలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. సమావేశంలో సెర్ప్ సీఈవో ఇంతియాజ్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఏపీఎంలు ఎస్.అప్పలనాయుడు, దధికుమార్‌లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు, అనంతరం సాధారణ రైతులకు అవగాహన కల్పిస్తూ సేంద్రియ ఎరువు వినియోగం, కషాయాల తయారీ, విత్తనశుద్ధి, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు వివరించాల్సి ఉంటుందన్నారు. అంతకుముందు ఏపీసీఎన్‌ఎఫ్(ఏపీ కమ్యూనిటీ నేషనల్ ఫార్మింగ్) నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, కార్యాచరణపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మండల సమాఖ్య ద్వారా ఐదేళ్ల పాటు మండలంలోని